
# మన చౌరాస్తా


తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 255 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం, 22 ఆగస్టు 2026 | పేజీలు :4

వరలక్ష్మీ..
నమోస్తుతే..

4




- విద్యార్థి దశ నుంచే విజేతగా ప్రస్థానం
- అరుదైన మైలురాయి చేరిన హంసిని

వివరాలు 3వ పేజీలో..

నేటి పోటీ ప్రపంచంలో చాలామంది పిల్లలు చదువు, ర్యాంకులు, కోరికల చుట్టూనే తమ ప్రపంచాన్ని నిర్మించుకుంటారు. చదువులో నంబర్ వన్‌గా నిలుస్తూనే, ఇంట్లోని ఆర్థిక పరిస్థితులను అవగతం చేసుకుని, నైతిక బాధ్యతతో ప్రవర్తించే పిల్లలు అరుదుగా ఉంటారు. ఆ కోవలోకే వస్తుంది హైదరాబాద్‌కు చెందిన గోపగోని హంసిని. విద్యార్థిగా తాను విజయాలు సాధిస్తూ, తోటివారికి దారిచూపిస్తూ ముందుకు సాగుతోంది. అలాంటి అరుదైన వ్యక్తిత్వానికి, అద్భుతమైన ప్రతిభకు అద్దం పడుతోంది. పాఠశాల స్థాయి నుంచే అలవరచుకున్న క్రమశిక్షణ, ఆలోచనా పరిణతి, నిరంతర శ్రమ, అంకితభావం, ఆర్థిక స్పృహ ఒక చిన్నారిని కెరీర్ ప్రారంభంలోనే ఎలా ఉన్నత స్థానంలో నిలబెడతాయో నిరూపించింది గోపగోని హంసిని.

- మన చౌరాస్తా, హైదరాబాద్ ప్రతినిధి



2 లో

## నోరు అదుపులో పెట్టుకోవాలి

- మంత్రి సురేఖను పదవి నుంచి తొలగించాలి
- జనగామ మాజీ వైస్ మున్సిపల్ వైస్ చైర్మన్ కంచె రాములు
- రెండో రోజు కొనసాగిన దీక్ష

'కొండా' నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టీపీసీసీ కార్యదర్శి, జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచె రాములు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత వ్యాఖ్యలకు నిరసన ఆయన చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజు కొనసాగింది. ఈ దీక్షకు డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ తో పాటు ఇతర నేతలు మద్దతు తెలిపారు.



2 లో

## ఘనపూర్‌లో రికార్డు స్థాయి అభివృద్ధి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- రఘునాథపల్లిలో రేషన్ కార్డుల పంపిణీ

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక నిధులతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం రఘునాథపల్లి రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు.

- మన చౌరాస్తా, స్టేషన్‌ఘన్‌పూర్

## పెండింగ్ భూసేకరణను వేగవంతం చేయాలి

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2

## ప్రజాహితం కోసం త్యాగం చేసిన వారిపై కక్ష సాధింపులు ఆపాలి : సీపీఎం

# పెండింగ్ భూసేకరణను వేగవంతం చేయాలి

- భూసేకరణ కోసం రూ. 2,800 కోట్లు విడుదలకు సీఎం ఆమోదం
- కొత్త ఆయకట్టు సృష్టించేలా భూసేకరణ
- పునరావాస పనుల్లో జాప్యం వద్దు
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సజావుగా కొనసాగేందుకు ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం, హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం వెంటనే రూ. 2,800 కోట్లు విడుదల చేసిందని, ఇందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల శాఖ ఎస్ఈ సీతారాం, తదితరులు పాల్గొన్నారు.



# నోరు అదుపులో పెట్టుకోవాలి

- మంత్రి సురేఖను పదవి నుంచి తొలగించాలి
- జనగామ మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్ కంచె రాములు
- రెండో రోజు కొనసాగిన రిలే దీక్ష

**జనగామ, మన చౌరాస్తా :** 'కొండా' నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టీపీసీసీ కార్యదర్శి, జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచె రాములు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత వ్యాఖ్యలకు నిరసన ఆయన చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజు కొనసాగింది. ఈ దీక్షకు డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్‌తో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు ఇతర నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కంచె రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో అద్భుతమైన ప్రజా పాలనతో దూసుకెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత విమర్శలు చేయడం సరికాదన్నారు. ఆ వ్యాఖ్యలను ఖండించాల్సిన మంత్రి తనకు సంబంధం లేదని ప్రకటన చేయండి ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కొండా సుస్మిత చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మంత్రి కొండా సురేఖను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల మల్లేశ్, మున్సిపల్ మాజీ చైర్మన్లు వేమళ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, సీనియర్ నాయకులు చింతకింది మల్లేష్, జాయ్ మల్లేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# సోమన్న ఆలయంలో వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో భాగంగా శ్రీ చండికాదేవి అమ్మవారికి పంచామృత అభిషేకాలు, శ్రీ సూక్త పూజా విధానం, విశేష నీరాజనాలు, మంత్రపుష్పం మరియు తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈ సామూహిక వ్రతంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు కుంకుమార్చన, పుష్పార్చనలు నిర్వహించి, ఒకరికొకరు వాయినాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్, మత్తగజం నాగరాజులతో పాటు ఆలయ సిబ్బంది రమేష్, రాములు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఘనపూర్‌లో రికార్డు స్థాయి అభివృద్ధి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక నిధులతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం రఘునాథపల్లి రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ రేషన్ కార్డులను ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవానికి అత్యున్నత భద్రతా ప్రమాణాలతో డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తున్నామని, రానున్న రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వీటితో అనుసంధానించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కోటి 06 లక్షల కార్డుల ద్వారా 3 కోట్ల 10 లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పంచాయతీ రాజ్ రోడ్లకు ₹300 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్లకు ₹172 కోట్లు మంజూరయ్యాయని, ఏడాది వ్యవధిలోనే ఈ పనులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే రఘునాథపల్లిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ₹100 కోట్లతో 220 కేవీ సబ్ స్టేషన్ నిర్మించనున్నట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, తహసీల్దార్, ఎంపిడివో, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.






## ప్రజాహితం కోసం త్యాగం చేసిన వారిపై

# కక్ష సాధింపులు ఆపాలి

### సీపీఎం సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా అభివృద్ధికి సహకరించి, కలెక్టరేట్ నిర్మాణం కోసం తమ ఇండ్లు, విలువైన స్థలాలను త్యాగం చేసిన ఏసిరెడ్డి నగర్ గుడిసెల వాసులపై అధికారులు, పాలకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరైన పద్ధతి కాదని సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ విమర్శించారు. సిపిఎం పట్టణ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2003 నుండి దేవాదాయ భూమిలో నివసిస్తున్న ప్రజలు, కలెక్టరేట్ అందుబాటులో ఉండాలన్న జిల్లా ప్రజల కోరిక మేరకు తమ స్థలాలను వదులుకున్నారని గుర్తుచేశారు. నిరుపేదల ఇళ్లను తొలగించవద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, కలెక్టరేట్ నిర్మాణానికి వారు సహకరించారని తెలిపారు. అయితే, ఇటీవల కలెక్టరేట్ కాంపౌండ్ వద్ద చిన్న వ్యాపారాలు చేసుకునే దళిత, బీసీ మహిళలను తొలగించడంపై, ప్రజా సమస్యలపై సిపిఎం ప్రశ్నించినందుకే నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు ప్రతిపక్షాల విజ్ఞప్తులను సానుకూలంగా తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ అధికార దుర్వినియోగాన్ని అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలకు ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు బూడిద గోపి, బొట్ల శ్రవణ్, పల్లెర్ల లలిత, కళ్యాణం లింగం, మంగ, బీరయ్య, పాము శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

Student special




- విద్యార్థి దశ నుంచే విజేతగా ప్రస్థానం
- అరుదైన మైలురాయి చేరిన గోపగోని హంసిని

(మన చౌరాస్తా, హైదరాబాద్ ప్రతినిధి)

నేటి పోటీ ప్రపంచంలో చాలామంది పిల్లలు చదువు, ర్యాంకులు, కోరికల చుట్టూనే తమ ప్రపంచాన్ని నిర్మించుకుంటారు. చదువులో నంబర్ వన్‌గా నిలుస్తూనే, ఇంట్లోని ఆర్థిక పరిస్థితులను అవగతం చేసుకుని, నైతిక బాధ్యతతో ప్రవర్తించే పిల్లలు అరుదుగా ఉంటారు. ఆ కోవలోకే వస్తుంది హైదరాబాద్‌కు చెందిన గోపగోని హంసిని. విద్యార్థిగా తాను విజయాలు సాధిస్తూ, తోటివారికి దారిచూపిస్తూ ముందుకు సాగుతోంది. అలాంటి అరుదైన వ్యక్తిత్వానికి, అద్భుతమైన ప్రతిభకు అద్దం పడుతోంది. పాఠశాల స్థాయి నుంచే అలవరచుకున్న క్రమశిక్షణ, ఆలోచనా పరిణతి, నిరంతర శ్రమ, అంకితభావం, ఆర్థిక స్పృహ ఒక చిన్నారిని కెరీర్ ప్రారంభంలోనే ఎలా ఉన్నత స్థానంలో నిలబెడతాయో నిరూపించింది గోపగోని హంసిని.

ఒక వైపు భక్తి, సంస్కృతి, సంప్రదాయ విలువలు.. మరోవైపు ఆధునిక సాంకేతికత, కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI).. ఈ రెంటినీ సమతుల్యం చేసుకుంటూ ఎదిగింది హంసిని. ఇలా ఒక్కో మెట్టు ఎక్కుతూనే కుటుంబం పట్ల బాధ్యతలతో అడుగులు వేస్తూ నేడు గ్లోబల్ ఐటీ దిగ్గజం HCL Technologiesలో HCL Techbee గా జాయిన్ అయింది. సమకాలీన సమాజంలో విద్యార్థులు, యువతకు ఆదర్శంగా నిలుస్తోన్న హంసిని ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం.

## స్ఫూర్తినిచ్చే నాయకత్వం..

హంసిని ఇంట గెలిచి రచ్చ గెలిచిన అమ్మాయి. ఇంట్లో పెద్దమ్మాయిగా తన బాధ్యతలను చిన్నతనం నుంచే ఎంతో పరిణతితో స్వీకరించింది. హంసిని ప్రయాణంలో అత్యంత కీలకమైన అంశం అభ్యాసనంతో పాటు.. తన విజ్ఞానాన్ని తోటివారికి పంచడం. చిన్నప్పటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ వస్తోన్న హంసిని.. తన ఇద్దరు చెల్లెళ్లు సహస్ర, సాత్వికలకు మార్గదర్శిగా నిలుస్తోంది. అలా బోధనా నైపుణ్యాన్ని కూడా విద్యార్థి దశలోనే వంటబట్టించుకుంది. చెల్లెళ్లకు చదువులో సందేహాలు నివృత్తి చేయడం, సంక్లిష్టమైన అంశాలను సులభంగా అర్థమయ్యేలా వివరించడం ఆమెలో చిన్నతనంలోనే లీడర్‌షిప్ నైపుణ్యాలను పెంపొందించింది. తన చదువుతో పాటు చెల్లెళ్లు సహస్ర, సాత్వికలకు చదువులో ఏ సందేహం వచ్చినా ఎంతో ఓపికతో నివృత్తి చేసేది. తాను స్వయంగా గ్రహించిన, అనుసరిస్తోన్న పరీక్షల వ్యూహాలను చెల్లెళ్లకు కూడా పంచుతూ ముందుకు సాగింది. పరీక్షల సమయంలో భయం లేకుండా మానసిక ప్రశాంతతతో ప్రశ్నలకు జవాబులు ఎలా రాయాలి, సమయాన్ని ఎలా మేనేజ్ చేసుకోవాలనే మెళకువలను చెల్లెళ్లకు నేర్పిస్తూ వారి చదువులోనూ కీలక పాత్ర పోషిస్తోంది. అలా ఆదర్శప్రాయమైన అక్కగా చెల్లెళ్ల ప్రేమానురాగాలు పొందుతోంది.



## విద్యలో మైలురాళ్లు..

హంసిని విద్యా ప్రయాణం అద్భుతమైన ఫలితాల సమాహారంగా చెప్పుకోవచ్చు. హార్డ్ వర్క్ ప్లస్ స్మార్ట్ వర్క్ జతకలిస్తే వచ్చే ఫలితాలకు హంసిని మార్కులే నిదర్శనం అవుతున్నాయి. పదో తరగతి (SSC) లో 9.0 CGPA సాధించింది. ఇంటర్మీడియట్ లో 93.5% మార్కులతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించింది. అంతేకాదు.. ఉన్నత విద్యా అవకాశాలనూ అందిపుచ్చుకుంది హంసిని. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో తన సత్తా చాటి, దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన SRM యూనివర్సిటీ వంటి సంస్థల్లో తొలి ప్రయత్నంలోనే సీటు సాధించింది.

## అవార్డులు, రివార్డుల పంట..

హంసిని కేవలం మార్కుల సాధనకే పరిమితం కాకుండా, వివిధ విభాగాలలో ప్రతిభ చూపి పలు జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు, ప్రశంసా పత్రాలు సొంతం చేసుకుంది. వీటి ఆధారంగా హంసిని విద్యా ప్రయాణం వరుస విజయాల సమాహారంగా చెప్పుకోవచ్చు. హంసిని సాధించిన కొన్ని అవార్డులు, రివార్డులు గమనిస్తే...

- 'Codingal' సంస్థ నిర్వహించిన టెక్నాలజీ ఆప్టిట్యూడ్ & కోడింగ్ విభాగంలో టాప్ 10 పర్సంటైల్ సాధించి STEM గుర్తింపు పొందిన 'కోడింగ్ స్టార్' సర్టిఫికేట్ పొందింది.
- ఆర్థోడాక్స్ కోడింగ్‌తో పాటు 'AI For Techies' ద్వారా AIఅసిస్టెడ్ కోడింగ్, పైథాన్ విజువలైజేషన్స్ నేర్చుకుని వర్క్ షాప్ సర్టిఫికేట్ సాధించింది.
- అంతరిక్ష విజ్ఞానంలో తన ఆసక్తికి నిదర్శనంగా భారత ప్రభుత్వ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ (NCERT) నిర్వహించిన "Apna Chandrayaan" క్విజ్‌లో సర్టిఫికేట్ పొందింది.
- SEMS Olympiad Foundation జాతీయ స్థాయిలో నిర్వహించిన National Level Talent Test లో కూడా తొమ్మిదో తరగతిలోనే తనదైన ప్రతిభను చూపించింది హంసిని.
- ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా జాతీయ సాహిత్య పరిషత్ & యువ భారతి నిర్వహించిన బాల గంగాధర్ తిలక్ ఉపన్యాస పోటీలలో ప్రశంసాపత్రం అందుకుంది.
- ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా జాతీయ సాహిత్య పరిషత్ & యువ భారతి నిర్వహించిన ఉపన్యాస పోటీలలో శ్రీమద్రామాయణంలో 'గుహుడు' పాత్రపై ప్రసంగించి 'బాల వాగ్విహిని'గా ప్రశంసాపత్రాన్ని అందుకుంది.
- యువ భారతి ఆధ్వర్యంలో భగవద్గీత సాంఖ్య యోగ శ్లోక పఠన పోటీలో పాల్గొని ప్రశంసాపత్రం పొందింది.
- ఈనాడు దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించి అందరి ప్రశంసలు అందుకుంది.
- పదో తరగతి ఫలితాల్లో చూపిన అత్యుత్తమ ప్రతిభకు గాను హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ద్వారా "Educational Scholarship 2025" ప్రశంసా పత్రాన్ని అందుకుంది. అలాగే, పదో తరగతిలో సాధించిన అత్యుత్తమ మార్కులకు గానూ కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక ప్రశంసాపత్రాన్ని అందుకుంది.
- దసరా, బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ధృవాంశ్ డ్యాన్స్ అకాడమీ నిర్వహించిన నృత్య పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచింది.
- ఆర్ట్ ఆఫ్ లివింగ్ నిర్వహించిన 21డేస్ మెడిటేషన్ ఛాలెంజ్‌లో "గోల్డ్ సర్టిఫికేట్" సాధించింది.

## పరిణతి చెందిన ఆలోచన..

హంసిని ప్రత్యేకత కేవలం పుస్తకాలు, చదువులకే పరిమితం కాలేదు. అలాగే, ప్రతిభ, విజ్ఞానానికి సంబంధించిన అవార్డులు, రివార్డులతోనే సరిపెట్టుకోలేదు. ఇంట్లోని పరిస్థితులను తనకు తానే అర్థం చేసుకునేంతటి సూక్ష్మగ్రాహి ఆ చిన్నారి. ఎంత బాగా చదువుతున్నా, ప్రతి క్లాసులో ర్యాంకులు సాధిస్తున్నా ఏనాడూ తల్లిదండ్రులను ఖరీదైన కోరికలతో ఇబ్బంది పెట్టలేదు, మారాం చేయలేదు హంసిని. చిన్న వయసులోనే ఆర్థిక వివేచన ఆమె సొంతం. ప్రతి విషయంలోనూ కుటుంబానికి ఏది తక్కువ ఖర్చు అవుతుందో, ఏది ఉపయోగకరమో అటువైపే మొగ్గు చూపేది. మరోవైపు.. తల్లిదండ్రులకు ఇంటి పనుల్లో సహాయపడుతూ ఒక ఆదర్శవంతమైన కూతురిగా నిలిచింది హంసిని.

## AI ఇంజనీర్ లక్ష్యం..

తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలపై పట్టు, కమ్యూనికేషన్ స్కిల్స్, మానసిక ఏకాగ్రత, AI (కృత్రిమ మేధ) రంగంలో ఎదగాలనే స్పష్టమైన ఆశయంతో తనదైన లక్ష్యాన్ని నిర్దేశించుకుంది హంసిని. నేటి వేగవంతమైన సాంకేతిక ప్రపంచంలో విద్యతో పాటు కెరీర్‌ను కూడా సమాంతరంగా ప్రారంభించాలనే సరికొత్త ఆలోచనతో ఆమె 'HCL Early Career Program'ను ఎంచుకుంది.


కఠినమైన ఎంపిక ప్రక్రియ, పోటీని తట్టుకుని, తొలి ప్రయత్నంలోనే హంసిని విజేతగా నిలిచింది. గ్లోబల్ ఐటీ దిగ్గజం HCL Technologiesలో Techbeeగా ఎంపికై, చదువుకుంటూనే ఉద్యోగం చేసే అరుదైన మైలురాయిని చేరుకుంది. Aspiring AI Engineer దిశగా తన తొలి అడుగు వేసింది.

## నేటి తరం యువతకు స్ఫూర్తి..

లక్ష్యం స్పష్టంగా ఉండి, దానికి క్రమశిక్షణ, నిరంతర శ్రమ, సాంకేతికతపై ఆసక్తి, కుటుంబం పట్ల బాధ్యత తోడైతే సాధించలేనిది ఏదీ లేదని గోపగోని హంసిని నిరూపించింది. సంస్కృతిని విస్మరించకుండా, ఆధునిక సాంకేతిక రంగాన్ని స్వాగతిస్తూ సొంత కాళ్లపై నిలబడుతున్న హంసిని.. నేటి తరం విద్యార్థులకు, ముఖ్యంగా స్వయం సమృద్ధిని కాంక్షించే యువతకు ఒక గొప్ప రోల్ మోడల్. గోపగోని హంసిని భవిష్యత్తులో సాంకేతిక ప్రపంచంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిద్దాం..

# వరలక్ష్మీ నమోస్తుతే..









## వన దుర్గామాత గుడికి

# రూ.50 వేల విరాళం అందజేత



**జనగామ, మన చౌరాస్తా :** శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా జనగామ పట్టణంలోని 13వ వార్డు వన దుర్గామాత దేవాలయానికి రూ.50,000 ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకులు అందజేశారు. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పానుగంటి సువార్త ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ రాజు, వార్డు అధ్యక్షుడు బొట్ల శంకర్, సీనియర్ నాయకులు గద్దం కవిత, నాయకులు సీసరాజు, ఉమేష్, బోల్లా సప్న మరియు స్థానిక భక్తుల సమక్షంలో ఈ ఆర్థిక సహాయాన్ని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.




Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**